## నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి

**● కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 17:** నిరుపేద బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాలు మేరకు కంటయపాలెం గ్రామానికి చెందిన గంగాదరి యాకయ్య,జన్నాపురెడ్డి మల్లారెడ్డి లు ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మహబూబ్ రెడ్డి బుధవారం వారి కుటుంబాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.6 వేలు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చెవిటి సధాకర్, యూత్ జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు మహేష్ యాదవ్, నాయకులు పంజాల అల్లూరు, నాల్లం కుమార్,శిరం శెట్టి వీరభద్రం,పల్లె సురేష్ గౌడ్, ఎనగందుల సురేష్, జోగి వెంకన్న, సంద్రీ రాజు,గంగ దారి వెంకటేష్, పస్తం అంజయ్య,యర్రం రాజు యాదవ్, వల్లపు రాఘవులు, మందపూరు శ్రీధర్, రాగి పరిపూర్ణాచారి, రాగి సత్యం, ఈదునూరి మధు,దితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని విమర్శించడం సరికాదు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** రామన్నపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ15-6-2026 సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండలంలోని వేరు వేరు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న బాధలను చూసి రైతులకు జరుగుతున్న నష్టాలను వారి యొక్క కష్టాలను రైతులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు తెలియజేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో మూడు నెలలు క్రితం వడ్లను మార్కెట్లోకి తెచ్చిన కొంటలేరు 40 కిలోల బస్తాకు 42 కిలోల 200 గ్రాముల వడ్లని జోకడం జరుగుతుంది గోడౌన్లో అన్లోడ్కు ఒక బస్తాకు 5 రూపాయలు రైతు దగ్గర తీసుకోవడం జరుగుతుంది వడ్లను లారీలో లోడ్ చేసిన తర్వాత మిల్లుల వద్దకు పంపగా ధాన్యం తూకం తక్కువగా ఉందని 500 బస్తాల రైతుకు 22 బస్తాల వడ్లను కట్ చేయడం జరుగుతుంది 20 రోజుల క్రితం పోయిన వడ్లకు డబ్బులు రైతుల ఖాతాలో పడట్లేదు ఎండలకు వానలకు గాలి దుమారాలకు టార్పిన్ పట్టాలు చినిగిపోవడం జరుగుతుంది ఈ విషయాలను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి తెలుపగా వారు రైతులు పడుతున్న బాధను తెలుసుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. దీనికి రామన్నపేట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం కోసం చేస్తున్నాడని నిన్న పత్రిక సమావేశంలో చెప్తున్నారు నిజాలు తెలుసుకొని రైతులకు జరుగుతున్న నష్టాలను వాస్తవాలను మాట్లాడితే రాజకీయ పబ్బం గడుపుకోవడం ఎలా అవుతుంది వాస్తవాలు మాట్లాడితే అసత్య ప్రచారాలు అంటారా ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై మాట్లాడే తప్పుడు మాటలు అసత్య ప్రచారం మానుకోవాలని తెలియజేయడం జరిగింది

## నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామం సుర్వి సరస్వతి బాలరాజు గౌడ్ నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, సుర్వి సురేష్ గౌడ్, మరియు వారి కుటుంబ సభ్యులు, వివరాలు కి వెళితే ఇందిరమ్మ గృహ నిర్మాణాలలో భాగంగా లబ్ధిదారులైన సుర్వి సరస్వతి బాలరాజ్ గౌడ్ లను ఈ సందర్భంగా శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఏ. రాములు రామన్నపేట ఎంపీడీవో



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:**రామన్నపేట మండల కేంద్రంలో ఎంపీడీవో ఏ రాములు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డి ఈ,) , హౌసింగ్ ఏఈ,రామన్నపేట మండలంలోని రామన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారుల గుడిసెలను (తాత్కాలిక నివాసాలను) క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా వారు నిర్మాణాల పురోగతిని పర్యవేక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు, లబ్ధిదారులకు అవసరమైన సూచనలు చేశారు.

# తొర్రూర్‌లో అత్యాధునిక ఆర్థోపెడిక్ ఆసుపత్రి ప్రారంభం





**● స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందాలి ● ఆసుపత్రిని ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 17:** గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం తొర్రూరు పట్టణంలో డాక్టర్ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ శ్రీనివాస్ ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ ను ఆమె రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రాంతీయ ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, అత్యాధునిక వసతులతో ఈ ఆసుపత్రిని అందుబాటు లోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా, స్థానికంగానే నిపుణులైన వైద్యుల సేవలు పొందేందుకు ఈ ఆసుపత్రి ఎంతగానో దోహదపడు తుంది. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, అత్యాధు నిక వైద్య పరికరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. రోగులకు అందించే సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన సేవలు అందిస్తూ ఆసుపత్రి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్ ముద్దసాని సురేష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారి కల నెరవేర్చిన జనసేనాని హన్మకొండలో సామాన్య బాలుడి ఇంటికి స్వయంగా వచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**● బిజీ షెడ్యూల్ పక్కనపెట్టి అభిమాని ఇంట హల్‌చల్ చేసిన 'పవర్ స్టార్'**

**● ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని, నేలపై కూర్చుని ముచ్చటించిన జనసేనాని**

**● కష్టాల్లో ఉన్న కుటుంబానికి భారీ ఆర్థిక సహాయం.. ఉపాధికి కొండంత భరోసా**

**● నెట్టింట వైరల్ అవుతున్న ఫోటోలు.. 'రియల్ హీరో' అంటూ నెటిజన్లు ఫిదా**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 17:** తనను ప్రాణంగా ఆరాధించే ఒక చిన్నారి వీరాభిమాని కలను నెరవేర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్వయంగా తరలివచ్చి తన ఉదారత్వాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు.ఒక రాష్ట్రానికి డిప్యూటీ సీఎంగా అత్యంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. వాటన్నింటినీ పక్కనపెట్టి, సామాన్య బాలుడి కోసం ఆయన కదిలిరావడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.హనుమకొండకు చెందిన నిరంజన్ అనే బాలుడు చాలా రోజులుగా పవన్ కళ్యాణ్‌ను కలవాలని ఆరాటపడుతున్న విషయం జనసేనాని దృష్టికి వెళ్ళింది. దీనిపై తక్షణమే స్పందించిన పవన్ కళ్యాణ్, బుధవారం నేరుగా ఆ చిన్నారి నివాసానికి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్‌ను తమ కళ్లముందు చూడగానే బాలుడు నిరంజన్, అతని కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పవన్ ఆ చిన్నారిని ఎంతో ఆప్యాయంగా పలకరించి, దగ్గరకు తీసుకుని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులందరితో ఎంతో సాధారణ వ్యక్తిలా నేలపైనే కూర్చుని ముచ్చటించారు. వారి కుటుంబ పరిస్థితులను, కష్టసుఖాలను ఎంతో ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు.కేవలం కలవడమే కాకుండా, ఆ కుటుంబం పడుతున్న ఆర్థిక ఇబ్బందులను చూసి పవన్ కళ్యాణ్ చలించిపోయారు. వారికి తక్షణ ఉపశమనం కోసం భారీ ఆర్థిక సహాయాన్ని అక్కడికక్కడే అందజేశారు. అంతేకాకుండా, భవిష్యత్తులో ఆ కుటుంబం గౌరవంగా బ్రతికేందుకు అవసరమైన జీవనోపాధిని కల్పిస్తానని, తానున్నానంటూ కొండంత భరోసా ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు.ఒక రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా, ఇంతటి మానవత్వాన్ని చాటుకున్న పవన్ కళ్యాణ్ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. "రియల్ హీరో అంటే మీరే సార్", "నిజంగా మీరు గ్రేట్" అంటూ అభిమానులు, నెటిజన్లు పవన్ కళ్యాణ్ ఉదారతపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చూపిన ఈ మానవతా దృక్పథం అందరి హృదయాలను గెలుచుకుంటోంది.

## మాట నిలబెట్టుకున్న ఉపసర్పంచ్: ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచిన గద్దల పరమేశ్వర్



**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 17:** రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తాము చెప్పే మాటలకు, చేసే పనులకు కట్టుబడి ఉంటే సమాజంలో ఎలాంటి గొప్ప మార్పు వస్తుందో నిరూపించారు పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామ ఉపసర్పంచ్ గద్దల పరమేశ్వర్. తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన తొలి గ్రామసభలో ఇచ్చిన మాట ప్రకారం నేడు ఆయన తన ఇద్దరు పిల్లలను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గద్దల పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా అధునాతన వసతులతో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉన్నాయి అని, నా యొక్క తొలి గ్రామసభలోనే నా పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివిస్తానని గ్రామస్తుల సాక్షిగా మాట ఇచ్చాను. ఈ రోజు నా పిల్లలు ఇద్దరినీ ఇక్కడే చేర్పించి నా మాటను నిలబెట్టుకోవడం ఎంతో గర్వంగా, సంతోషంగా ఉంది అని ఆయన పేర్కొన్నారు.సమాజంలో ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల ఉచిత సంక్షేమ పథకాలను లబ్ధిదారులుగా మనం ఎంతో సంతోషంగా అందుకుంటున్నామని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విద్యా పథకాలను కూడా అంతే సంతోషంగా స్వీకరించి, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని ఆయన కోరారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం మోయలేక ఇబ్బంది పడే కన్నా.. అన్ని వసతులు, పౌష్టికాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్న ప్రభుత్వ బడులకు పంపడం ద్వారా పిల్లలకు అద్భుతమైన విద్యాభ్యాసం లభిస్తుందని స్పష్టం చేశారు. ప్రతి యొక్క తల్లి తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి, ప్రైవేట్ వ్యామోహాన్ని వీడి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నేడు తన పిల్లలతో పాటుగా గ్రామంలో ఉన్నటువంటి ఒక ఆరు మంది విద్యార్థులను కూడా తీసుకొచ్చి చేర్పించడం జరిగింది. ఉపసర్పంచ్ తీసుకున్న ఈ సంచలన, ఆదర్శ నిర్ణయాన్ని గ్రామ ప్రజలతో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు. ప్రజాప్రతినిధులే స్వయంగా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడం వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

